మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :18 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 23-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## పన్నేతర రెవెన్యూపై దృష్టి పెట్టండి



హైదరాబాద్, జూన్ 22 పన్నేతర రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్‌గా దృష్టి సారించాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. పన్నేతర రెవెన్యూతో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవాలని సూచించారు. ఆదివారం సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా నిలిపివేయకుండా కొత్తగా రూ.33,600 కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. బడ్జెట్ నిధులను అన్ని శాఖలకు సమానంగా పంచాలని అధికారులకు సూచించారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్‌లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

## నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

హైదరాబాద్, జూన్ 22 రహదారుల, భవనాల (ఆర్ అండ్ బీ) శాఖ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో ఆ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. త్వరగా పూర్తయి వాడుకలోకి వచ్చేవాటికి మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 5 జిల్లా సమీకృత కార్యాలయాల (ఆదిలాబాద్, వరంగల్, ములుగు, నారాయణపేట, కరీంనగర్) పనుల పురోగతిపై మంత్రి ఆరా తీయగా.. పెండింగ్ బిల్లుల అంశాన్ని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పనులు తుది దశలో ఉన్న వరంగల్, ములుగు జిల్లా కలెక్టరేట్లు వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని చెప్పారు. ఆర్వోబీల నిర్మాణంపై ఆరా తీసిన మంత్రి..నిజామాబాద్ మాధవనగర్ ఆర్వోబీ పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి



సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణం చివరి దశలోఉన్న ఆర్వోబీలు, మెడికల్ కాలేజీలు, టిమ్స్ హాస్పిటల్స్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వర్క్ ఏజెన్సీలకు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టితో మాట్లాడి క్లియర్ చేయిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.

# బనకచర్లపై ఏం చేద్దాం!




హైదరాబాద్, జూన్ 22 : గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాష్ట్రం తరపున తీసుకోవాల్సిన చర్యలు, అవలంబించాల్సిన విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అసలు బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కేంద్రానికి ఇచ్చే ముందే ఏపీ సర్కారు తెలంగాణతో చర్చించి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిలో వ్యాఖ్యానించి విషయం తెలిసిందే. గోదావరి, కృష్ణా జలాల వివాదాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కూర్చుని మాట్లాడుకుందామని కూడా ఆయన అన్నారు. కాగా, సోమవారం జరగనున్న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో బనకచర్ల వ్యవహారంపై కీలకంగా చర్చించనున్నట్లు తెలిసింది. మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలోని 6వ అంతస్తులో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల వ్యవహారంపై ఆదివారం ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, మంత్రి కూడా కొంత చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగానే గోదావరి-బనక చర్ల ప్రాజెక్టు విషయంతోపాటు ఏపీతో నెలకొన్న మరికొన్ని వివాదాలపై కూడా చర్చించేందుకు ఇరు రాష్ట్రాల మంత్రులతో సమావేశం నిర్వహించాలనే ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది.రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి గతంలో ప్రజాభవన్ వేదికగా రెండు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి సమావేశమైన విషయం తెలిసిందే. ఆ తరహాలోనే ఈసారి తొలుత అధికారులు, మంత్రులతో కమిటీని నియమించి చర్చించాలని, ఆ తరువాత ఇరువురు ముఖ్యమంత్రులు సమావేశమై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం. మంత్రివర్గ సమావేశంలో ఇదే అంశంపై కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు తాము మిగులు జలాలనే వినియోగించుకుంటామని ఏపీ చెబుతున్న నేపథ్యంలో తెలంగాణ పరి?ధిలో గోదావరి, కృష్ణా నదులపై ప్రతిపాదించిన ప్రాజెక్టులన్నింటికీ నిరభ్యంతర పత్రం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఇరు రాష్ట్రాల నీటి వాటాల కేటాయింపుల అంశంపైనా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. దీనిపై తీసుకున్న నిర్ణయాల ప్రకారమే ఏపీతో చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితోపాటు పాలమూరు-రంగారెడ్డిలో మూడు ప్యాకేజీల సవరణ, రాజీవ్ భీమా, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం సవరణ అంచనాలు, మేడిగుంట వాగు ప్రాజెక్టుల సవరణ అంచనాలపైనా చర్చించనున్నారు. కాళేశ్వరం విచారణ కమిషన్.. గత క్యాబినెట్ సమావేశ వివరాలను ఇవ్వాలని కోరిన నేపథ్యంలో దానిపైనా చర్చించ్చువచ్చని తెలుస్తోంది.

### కాంగ్రెస్‌లో మేం ఉండాలా?

## కొండా దంపతులా?

వరంగల్/హైదరాబాద్, జూన్ 22 సొంత పార్టీ నేతలతో మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్‌రావు దంపతుల వివాదం కాంగ్రెస్ పెద్దల వద్దకు చేరింది. కొండా దంపతుల తీరును నిరసిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆదివారం హైదరాబాద్‌లో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను, టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవిని వేర్వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సమాచారం అందించి, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ నెల 19న రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి.. సొంత పార్టీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశరెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో మంత్రి సురేఖ, ఎమ్మెల్యే ప్రకాశరెడ్డి మధ్య జరిగిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం, గీసుకొండ పోలీసస్టేషన్‌లో మంత్రి ఎస్‌హెచ్‌వో సీట్లో కూర్చున్న విషయాలను ప్రధానంగా మీనాక్షి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. "వారిని కట్టడి చేయకపోతే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది. పార్టీలో వారు ఉండాలా? మేము ఉండాలో చెప్పండి" అని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించినట్లు సమాచారం. దీంతో ఈ విషయాన్ని పీసీసీ చీఫ్‌తో చర్చిస్తామని, జిల్లాతో సంబంధం లేని వ్యక్తులతో టీపీసీసీ ఆధ్వర్యంలో కమిటీ వేసి విచారణ చేయిస్తామని, ఆ కమిటీ నివేదిక ఆధారంగా కార్యాచరణ ఉంటుందని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు తెలిసింది. ఆమెను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్.నాగరాజుతోపాటు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఉన్నారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. కొన్ని రోజులుగా పార్టీలో చోటుచేసుకుంటున్న ఘటనలకు సంబంధించి అందిన ఫిర్యాదులపై వారు చర్చించినట్లు తెలిసింది. మంత్రి కొండా సురేఖ, కొండా మురళి దంపతుల తీరుపై వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు చేసిన ఫిర్యాదుతోపాటు రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో నాయకుల క్రమశిక్షణ ఉల్లంఘనలకు సంబంధించిన వచ్చిన ఫిర్యాదులపైనా వీరు చర్చించినట్లు సమాచారం




## ఇరాన్ అణు కేంద్రాలపై.. అమెరికా బాంబుల వర్షం

టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూయార్క్/న్యూఢిల్లీ, జూన్ 22: ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అమెరికా రంగంలోకి దిగింది. అగ్రరాజ్యం బీ2 బాంబర్లతో విరుచుకుపడింది. ఇరాన్‌లోని ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలపై బీయూ-57 బంకర్-బస్టర్ బాంబులు, తొమహాక్ క్షిపణులతో భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో మూడు అణుకేంద్రాలు నేలమట్టమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిలువరించినట్లు.. ఈ విషయంలో తమ లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. అమెరికా సహకారానికి ఇజ్రాయెల్ కృతజ్ఞతలు తెలపగా.. ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైంది. "అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ముగించడం మా వంతు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదెవ్ ఏకంగా "ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకుంటే.. ఆ దేశానికి న్యూక్లియర్ వార్‌హెడ్లను అందజేయడానికి ఎన్నో దేశాలు సిద్ధంగా ఉన్నాయి" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ గ్రూపులు హౌతీ, హమాస్ కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికాను హెచ్చరించాయి. అమెరికా దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర క్షిపణి దాడులు జరిపింది. టెల్‌అవీవ్, హైఫా తదితర ప్రాంతాల్లో తీవ్ర నష్టం నమోదైంది.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 22(నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో సోమవారం (23.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అగ్రికల్చర్ ఏరియా ఆఫ్ చందుపట్ల గుడా, ఎదులబాద్, మరుపల్లిగూడెం, పోతురాజు గూడెం, కొత్తగూడెం, మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు చందుపట్ల గూడ, ఎదులాబాద్, మరుపల్లిగూడెం, పోతురాజు గూడెం, కొత్తగూడెం.
పోచారం మున్సిపల్ పరిధిలో సోమవారం (23.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్న నగర్, డాక్టర్ కాలనీ, జీడిమెట్ల ఎక్స్ రోడ్, అరుంధతి కాలనీ, హుడా కార్తికేయ, కాకతీయ నగర్, స్వర్ణగిరి కాలనీ, వైష్ణవి కాలనీ, చౌదరి గుడా విలేజ్. మధ్యాహ్నం 1430 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సప్తగిరి కాలనీ, రేవతి రైస్ మిల్, నారపల్లి వీకర్ సెక్షన్, ఏరియా నియర్ అంజనీ స్కూల్, జోడిమెట్ల ఎక్స్ రోడ్, విజయపురి కాలనీ, అశోక్ లేలాండ్ షోరూం నియర్ బై, తాజా ఫుడ్స్ నియర్ బై, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# నారాయణ గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ - మున్సిపల్ కమిషనర్




**ఘట్కేసర్ జూన్ 22 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలకు ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ తెలియజేయునది ఏమనగా జూన్ 23 2025 సోమవారం రోజు ఉదయం 11 గంటలకు మాధవరెడ్డి బ్రిడ్జి పక్కన ఉన్న నారాయణ గార్డెన్స్ లో ఇంద్రమ్మ ఇండ్ల పత్రల పంపిణీ చేయడం జరుగుతున్నది కావున అర్హులందరూ సకాలంలో హాజరై తమ తమ పత్రాలు తీసుకపోవాలని తెలియజేశారు.


# డ్రగ్స్ మత్తుతో జీవితం మసి

## డ్రగ్స్,మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన రుద్ర క్రాంతికుమార్ తుంగతుర్తి సబ్ ఇన్స్పెక్టర్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 22:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసుకోవాలని తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక కూలీలకు, ప్రజలకు మాదకద్రవ్యాల నివారణ పై తుంగతుర్తి ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ ఆదివారం అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయస్సులో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో ఉ న్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ ఎంతో మంది జీవితాలు మధ్యంతరంగా ఆగిపోతున్నాయన్నారు. డ్రగ్స్ మత్తుతో జీవితం మసి అవుతుంది, వాటిని మానేస్తే జీవితం ఖుషి అవుతుందని అన్నారు. మదకద్రవ్యాలను ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలని వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. రైత సమాజంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా పాటుపడాలని అన్నారు. ఈ డ్రెస్ అనే మహమ్మారి వల్ల మన పిల్లలు మన బావి భారత పౌరులు ప్రమాదంలో పడుతున్నారని వీటిని రవాణా జరగకుండా ఎక్కడికి అక్కడికి నివారించాలని కోరారు. దీనికోసం జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలని చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 22:**
తుంగతుర్తి మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన జెరిపోతుల ధనమ్మ అనే భవన నిర్మాణ కార్మికురాలు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను భారత రాష్ట్ర సమితి తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కార్మిక విభాగం నియోజకవర్గం ఇంచార్జ్ గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ లు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు శ్రీ డా" గాదరి కిశోర్ కుమార్ కార్మిక సంక్షేమం కోసం కార్మిక భీమా భరోసా కార్యక్రమం ను ఏర్పాటు చేసి ఆ కార్యక్రమము ద్వారా నిరుపేదలైనటువంటి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను వారి ఆర్థిక సహాయంతో అందజేయడం జరిగింది. అందులో భాగంగానే ఆనాడు కిశోరన్న అందించిన లేబర్ ఇన్సూరెన్సు కార్డు తోనే బండరామారం కు చెందిన కార్మికురాలు అనారోగ్యంతో మరణించడం వల్ల వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత లబ్ది అందుతుందని అన్నారు. అతి త్వరలో ఒక లక్ష ముప్పై వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడిదల వెంకన్న,వీరమళ్ళు ఉప్పలయ్య ఎల్లయ్య,యాదయ్య పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను అంధకారం చేసుకోవద్దు -ఎస్ఐ ఎం.ఐలయ్య



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 22)**
యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను అంధకారం చేసుకోవద్దని మాదకద్రవ్యాల నిర్మూలన బాధ్యత మనందరిపై ఉందని నాగారం ఎస్సై ఎం. ఐలయ్య అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు నాగారం గ్రామంలోని క్రీడా ప్రాంగణం వద్ద మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నాగారం పోలీసులు గ్రామస్తులకు మాదకద్రవ్యాలు డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం ఐలయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత పెడదారి పడుతున్నారని, అది ఒక వ్యసనంగా మారుతుందని అన్నారు. ఇదిలాగే కొనసాగితే మానవతా విలువలు తగ్గిపోవడంతో పాటు కుటుంబాలు విచ్ఛిన్నమై, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అందువలన ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కాలేయం దెబ్బతినడం, శ్వాసకోశ సమస్యలు, గుండె సమస్యలు మరియు నాడీ సంబంధిత నష్టం వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాల రహిత గ్రామాలుగా మన గ్రామాలను మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని మహిళకు గాయాలు

**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 22)** లారీ ఢీకొని మహిళకు గాయాలు అయిన సంఘటన నాగారం బంగ్లా క్రాస్ రోడ్ వద్ద ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధమానుకోట గ్రామానికి చెందిన మామిడి బాలమణి (43) భర్త ఎల్లయ్య తన కొడుకుల వద్దకు హైదరాబాద్కు పోయి వస్తుండగా నాగారం బంగ్లా ఎక్స్ రోడ్ వద్ద బస్సు దిగి రోడ్ క్రాస్ చేసి వర్ధమానుకోట వైపు వెళ్తుండగా అక్కడి నుంచి లారీ వచ్చి ఢీకొనడంతో తన కుడి కాలికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకుని అక్కడికి వచ్చిన పోలీసు కానిస్టేబుల్ లావణ్య తన దగ్గర ఉన్న స్కార్ఫుతో మహిళ గాయాన్ని కట్టి బ్లీడింగ్ ని ఆపి హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వాలనుకున్నాడు.. రీల్స్ చేసేందుకు వెళ్లి..



రీల్స్ వెర్రి ప్రాణాలు తీస్తోంది. లైక్స్, ఫాలోవర్స్ వేటలో యువత ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఇలా రాత్రికి రాత్రే సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు యువత ఎంత దూరమైనా వెళ్తున్నారు. తాజాగా హైదరాబాద్ నగర పరిధిలో దారుణం చోటుచేసుకుంది.. ఇన్స్టాలో రీల్స్ కోసం వెళ్లి ఓ యువకుడు మరణించాడు.. ఈ ఘటన శంషాబాద్ మానస హిల్స్లో ఆదివారం జరిగింది.. రీల్స్ చేసేందుకు వెళ్లి ఒక ఇంటర్మీడియట్ విద్యార్థి క్వారీలో మునిగి మృతిచెందాడు. బోరాబండ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల మిర్జా షోయబ్ బైగ్ తన ఫ్రెండ్స్తో కలిసి ఆదివారం మానస హిల్స్ వద్ద ఉన్న క్వారీల దగ్గరకు వెళ్లాడు. అక్కడ ఇన్స్టాగ్రామ్ రీల్స్ తీయడం కోసం వీడియో షూట్ చేస్తుండగా షోయబ్ తడబడి నీటిలో పడిపోయాడు. ఈ విషయాన్ని ఆర్జీఐ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కె. బాలరాజు నిర్ధారించారు.సమాచారం అందుకున్న వెంటనే ఆర్జీఐ ఎయిర్పోర్ట్ పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్, డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకుని షోయబ్ను రక్షించేందుకు ప్రయత్నించాయి. అయితే వారి ప్రయత్నాలు ఫలించలేదు.. కొంతసేపటికి షోయబ్ మృతదేహాన్ని నీటి నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.
అయితే.. షోయబ్ మృతితో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమారుడు మానస హిల్స్కు వెళ్తున్న విషయం తెలియదని షోయబ్ తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆడుకుంటానికి బయటకు వెళ్తున్నానని చెప్పినట్లు వెల్లడించారు.
ఎదిగిన తర్వాత తమకు ఆసరాగా ఉంటాడనుకున్న తనయుడు.. అలా విగతజీవిగా ఇంటికి రావడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. ఈ విషాదకర ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సముద్రతీరంలో ఘనంగా .. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం బాపట్ల మండలం సూర్యలంక







నమస్తే హైదరాబాద్ :
యోగా దినోత్సవంలో భారీగా పాల్గొన్న ఔత్సాహికులు
- పదివేల మందితో యోగసనాలు
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎం. కొండయ్య యాదవ్
- ఉత్సాహంగా యోగ ఆసనాలు వేసిన అధికారులు, విద్యార్థులు
- ఆకట్టుకున్న కేర్ యోగ నేచరోపతి మెడికల్ కాలేజీ విద్యార్థులు యోగ విన్యాసాలు
- యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ జె. వెంకటమురళి
- మనిషి ఆయుషు పెరగాలన్న మంచి ఆరోగ్యంకోసం యోగ సాధన అవసరం
- ఋషులు,మహర్షులు మనకి యోగ అనే దివ్య ఔషధాన్ని అందించారు
- యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు, మంచి జీవనం పొందవచ్చు.
- యోగాను అందించిన ఆదియోగి, పతంజలికి నమస్కారాలు..
- యోగా సాధకులు ఒత్తిడిని జయించి విజయం సాధిస్తారు..
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2047 సంవత్సరం నాటికి వికసిత్ భారతదేశంగా ఎదగాలని లక్ష్యం
- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వం లక్ష్యం
- యోగాంధ్ర నుంచి స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం వెళ్తుంది.
- ఇంటర్నేషనల్ యోగడే భారతదేశం దక్కిన గౌర

# కన్నెధార వసంతరావుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కేటాయించాలి



:నమస్తే హైదరాబాద్ : అమరావతి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన సీనియర్ నాయకులు పెదకూరపాడు తెదేపా నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు దిక్సూచి తెలుగుదేశం పార్టీ పుట్టిన నుండి ఏ పదవి ఆశించకుండా పార్టీ నే నమ్ముకుని అంకితభావంతో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీకి వీరాఅభిమాని అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన కన్యధార వసంతరావుకి ఆయన పార్టీకి చేసిన సేవలను నాయకులు గుర్తించి క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి బహుమతిగా ఇవ్వాలని పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా అమరావతి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వసంతరావు అభిమానులు ప్రజల సైతం అంటున్నారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపునకు అమరావతి మండలంలో శ్రాయ శక్తుల భారీ మెజారిటీకి నాయకులు అందరితో కలిసి కృషి చేశారు వసంతరావు స్ధానిక ఎమ్మెల్యే పార్టీ అధిష్టానం చంద్రబాబుకు లోకేష్ బాబుకు వసంతరావు పేరు సిఫారసు చేసి పదవి ప్రకటించాలని కార్యకర్తలు అంటున్నారు



# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవందుర్గి మండలంలో ఘనంగా ..




నమస్తే హైదరాబాద్ :
పల్నాడు జిల్లా,దుర్గి మండలం లోని పలు స్కూల్స్,కార్యాలయాలు,గవర్నమెంట్ హాస్పిటల్లో యోగ దినోత్సవంలో భారీగా పాల్గొన్న ఔత్సాహికులు
- ఉత్సాహంగా యోగ ఆసనాలు వేసిన అధికారులు,విద్యార్థులు
-విద్యార్థులు యోగ విన్యాసాలు
- యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం
- మనిషి ఆయుషు పెరగాలన్న మంచి ఆరోగ్యంకోసం యోగ సాధన అవసరం
ఋషులు,మహర్షులు మనకి యోగ అనే దివ్య ఔషధాన్ని అందించారు
- యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు,మంచి జీవనం పొందవచ్చు.
- యోగాను అందించిన ఆదియోగి,పతంజలికి నమస్కారాలు..
- యోగా సాధకులు ఒత్తిడిని జయించి విజయం సాధిస్తారు..
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2047 సంవత్సరం నాటికి వికసిత్ భారతదేశంగా ఎదగాలని లక్ష్యం
- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వం లక్ష్యం
- యోగాంధ్ర నుంచి స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం వెళ్తుంది.
- ఇంటర్నేషనల్ యోగడే భారతదేశం దక్కిన గౌర

# ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ రామయ్యకు ఘనంగా నివాళులు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కందుకూరు రూరల్ టి. నాగ బ్రహ్మం, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, సీనియర్ పాత్రికేయులు కంచర్ల రామయ్య పార్థివదేహానికి పూలమాలవేసి ప్రకాశం కాలేజ్ స్టూడెంట్ జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది ,తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ నివాళ్ళును అర్పించారు.

# యోగా జీవితంలో ఒక భాగం ..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ :
,ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.
పట్టణంలోని మినీ స్టేడియం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కావలి పురపాలక సంగం ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన వారితో స్టేడియం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని యోగాసనాలు నిర్వహించారు. విశాఖపట్నం లో జరుగుతున్న యోగా కార్యక్రమాన్ని తిలకిస్తూ, యోగాసనాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వైజాగ్ లో జరుగుతున్న యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని వివరించారు. యోగ అనేది మనిషిలో ఒక భాగం కావాలని, మానసిక ఒత్తిడి నుంచి బయటికి రావడానికి, శరీర ఆకృతిని పెంచుకోవడానికి, శరీరంలో ఉన్న రుగ్మతలను తొలగించుకోవడానికి, సమస్యల నుంచి బయట పడడానికి, ఆరోగ్యానికి ప్రధానమైనటువంటి సూత్రంగా యోగ పని చేస్తుందని తెలిపారు. మన ప్రధాని మోడీ కృషితో ఈరోజున జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించి, నేడు 11వ వార్షికో జరుపుకుంటున్నామని, గిన్నీస్ బుక్ రికార్డుని సాధించబోతున్నామని తెలిపారు. కొన్ని కోట్ల మంది ఒకేసారిగా ఆంధ్రప్రదేశ్లో చేసినటువంటి దానికి ఒక వరల్డ్ రికార్డుని ఆంధ్రప్రదేశ్ సృష్టిస్తూ, రెండో విధంగా 5 లక్షల మందితో ఒకే ప్రాంతంలో ఈరోజు ప్రధానమంత్రి చేతుల మీదగా జరగటం మరొక గిన్నీస్ బుక్ రికార్డు గా ఎక్కిందన్నారు. ప్రతి రోజు కుటుంబ సభ్యులు అందరూ కూర్చొని 30 నిమిషాల పాటు యోగాన్ని సాధన చేయగలిగితే, అన్ని రకాల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. మన ఆరోగ్యం బాగుండాలి, మన దేశం బాగుండాలి అంటే, మనందరం కూడా ఆరోగ్యవంతులుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీ కృష్ణ, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, కావలి డిఎస్పీ శ్రీధర్, యోగా గురువులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

NH paper 23-06-25 (4).pmd 3 6/23/2025, 3:43 PM

# యోగాంధ్రతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ఎంపీ లావు





**నమస్తే హైదరాబాద్ :** ప్రజలకు మేలైన ఆరోగ్యం కోసం ఇంటింటికీ యోగా మోడీ చంద్రబాబు సంకల్పం అని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు శనివారం అన్నారు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గ అమరావతిలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ఎంపీ పాల్గొనిమాట్లాడారు అమరావతి తాసిల్దార్ మీసాల ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటింటికీ యోగా చేరువ చేసి శారీరక మానసిక దృఢత్వంతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని దృడ సంకల్పాన్ని ప్రజలు అవగాహన చేసుకొని యోగా నిత్య జీవితంలో భాగంగా ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు యోగాంధ్రతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన జరుగుతుందని ప్రజలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు ఆర్డీవో రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ మనదేశంలో పుట్టిన యోగా ప్రపంచ దేశాలు అవలంబించడం దేశానికి గర్వకారణమని అన్నారు ఎంపీపీ మేకల హనుమంతరావు యాదవ్ మాట్లాడుతూ యోగ అనే మంచి కార్యక్రమాన్ని ప్రియతమ ప్రధానమంత్రి ప్రజా ఆరోగ్యం కొరకు దేశ ప్రజల కొరకు చేపట్టారని ప్రధానమంత్రిని కొనియాడారు తాసిల్దార్ మీసాల డేనియల్ మాట్లాడుతూ ప్రజలు రోగాల బారిన పడకుండా యోగాతో రోగనిరోధకశక్తి పెరుగుతుందని ప్రజల జీవన కాలం పెరుగుతుందని తాసిల్దార్ అన్నారు అమరావతి టీ. ఎంపీడీవో పార్వతి యోగా వలన మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతరావు యాదవ్ , జనసేన నియోజకవర్గ నాయకులు యర్రంశెట్టి రామకృష్ణ ఎంఈఓ శివ బాబు, అమరావతి నాయకులు భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# బేస్తవారిపేటలో రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి...



**నమస్తే హైదరాబాద్ :** బేస్తవారిపేట: ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలో క్రాంతి ట్రాన్స్ పోర్ట్ లారీని వెనకనుంచి కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారందరిని స్థానిక కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు అందరూ పొన్నూరుకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిగత పనులపై వీరు నంద్యాలకు వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.....

# 11 వ ప్రపంచ యోగ దినోత్సవం

## మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలో నిర్వహణ





**నమస్తే హైదరాబాద్ :** యోగాంధ్ర లో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారులు తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం పెద్దవడుగూరు నందు యోగ కార్యక్రమంలో పాల్గొని లైవ్ టెలికాస్ట్ ను విద్యార్థినులకు చూపించడం జరిగినది. యోగ ప్రాధాన్యత వివరిస్తూ ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 యొక్క ఇతివృత్తం " ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం ", ఇది భారతదేశం తన జి20 అధ్యక్ష పదవిని "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు"పై ఆధారంగా చేసుకునిందనే ఏకీకృత దృక్పథంతో ప్రతిధ్వనిస్తుంది అని తెలిపారు. యోగ డే సందర్భంగా పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. మరియు స్వర్ణఆంధ్రా, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎంఇఓ లు జి. రాముడు, హెచ్. గురు ప్రసాద్ ప్రిన్సిపల్ ఉషా పాఠశాల సిబ్బంది అంగన్వాడీ కార్యకర్త మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ చెన్ను మారుతిని సన్మానించిన ఆకుపాటి.



**నమస్తే హైదరాబాద్ :** రాజస్థాన్ లోని రాఫెల్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అధ్యాపకులు మరియు ఫార్మసీ రీసెర్చ్ నందు అపార అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ డాక్టర్ చెన్ను మారుతి ప్రసాద్ రావు ను తన నివాసంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ,కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# మోడల్ ప్రైమరి స్కూల్ - మాచవరంలో యోగాంధ్ర మస్వచ్ఛ ఆంధ్ర -

**నమస్తే హైదరాబాద్ :** స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయులు ఏవి రావు అధ్యక్షతన శనివారంజరిగింది. విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయం ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత అవగాహనా ర్యాలీ, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం లో జంక్ సభ్యులు, హైస్కూల్ కొండపి శ్రీను, గ్రామనాయకులు చిరంజీవి రెడ్డి, మోహన్ ఉపాధ్యాయులు పవన్, దయావతి, నాగమణి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# అత్తులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో యోగ డే లో పాల్గొన్న డాక్టర్ శివరత్న కుమార్





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలం అత్తులూరు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 11వ అంతర్జాతీయ యోగ డే కార్యక్రమం వైద్య అధికారి శివ రత్న కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు సిబ్బంది తదితరులు యోగాసనాలు చేశారు సందర్భంగా డాక్టర్ శివ రత్న కుమార్ మాట్లాడుతూ యోగా చేయటం వలన మానసిక ఒత్తిడి దూరం అవుతుందని మంచి ఆరోగ్యం తెలిపారు ప్రతి ఒక్కరూ యోగా అలవర్చుకోవాలని సూచించారు

# పెదపాలపర్రులో విజయవంతంగా ముగిసిన యోగాసనాలు







**నమస్తే హైదరాబాద్ :** పెదపాలపర్రులో విజయవంతంగా ముగిసిన యోగాసనాలు:::: ఏలూరు జిల్లా ముదినేపల్లి::::: యోగా లో పాల్గొనాలని ప్రధాని మోడీ పిలుపు మేరకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ముఖ్య అతిథులుగా విచ్చేసి, కైకలూరు నియోజక వర్గ శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం ముదినేపల్లి మండలం పెదపాలపర్రులో ఆధ్వర్యములో ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈరోజు ముదినేపల్లి టీ.డీ.పీ. పార్టీ మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి పిలుపు మేరకు 11వ అంతర్జాతీయ యోగా ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ఈ రోజు కార్యక్రమములో భాగంగా ముదినేపల్లి లోని పెద్దపాలపర్రులోని పంచాయతీ అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లో యోగ కార్యక్రమంలో పాల్గొని ఆసనాల ఉపయోగాలు గురించి వివరించారు ఈ కార్యక్రమం లో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,పెదపాలపర్రు గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్,ఉప సర్పంచ్ గన్నమనేని వెంకటేశ్వరరావు, బి.జెపి పార్టీ కైకలూరు నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనీర్ బి.బి.వి.నరసింహారావు, గ్రామంలోని వివిధ శాఖల అధికారులు,అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు,గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు మరియు నీటి ఉపయోగాలు వివరించి,ప్రతి ఒక్కరు వారి వారి పరిసరాలలో ఇంకుడుకుంటలు తవ్వించుకొని నీటి నీల్వలను పెంపొందించుకోవాలన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంకుడుగుంటలను తవ్వించే కార్యక్రమం లోపాల్గొని, మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి,అందరూ చేత ప్రతిజ్ఞ చేయించారు అనంతరం అల్పాహార విందుని ఏర్పాటు చేయించి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, ముదినేపల్లి మండలాధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి, ఆదిత్య చౌదరి,అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కోనూరులో యోగ డే దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నందిగం ఆశీర్వాదం





**నమస్తే హైదరాబాద్ :** అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పిలుపుమేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని కోనూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ దినోత్సవం ముఖ్య ఉద్దేశం ఒకే భూమి... ఒక్కటే ఆరోగ్యం కోసం యోగా అనే సంకల్పంతో ఈ ఏడాది యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు యూనిట్ ఇంచార్జ్ వాసిరెడ్డి రవి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది యోగమార్గాన్ని సాధనం చేసుకొని ముందుకు సాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏకుల నీలంబ్రం గ్రామపంచాయతీ కార్యదర్శి బత్తుల శివయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ నరసింహారావు మత్స సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలను పెంచేదే యోగా కార్యక్రమం

## ఏ.కే.యూలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** ,వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి మందులతో అవసరం లేకుండా ఆయురారోగ్యములను, ఆయుష్షును పెంచేదే యోగా కార్యక్రమమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించిన 'యోగాంధ్ర ' కార్యక్రమంలో వి.సి ప్రొఫెసర్ మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు డాక్టర్ రావిపాటి ప్రసాద రావు తదితరులు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ యోగాసనాలు నిర్వహించడం ద్వారా శారీరక ధృడత్వం పెరుగుతుందని తద్వారా మానసిన శక్తి, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. యోగా, ప్రాణయామం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓంకారాన్ని వినడం ద్వారా మనస్సు ప్రశాంతతను పొందుతుందని,తద్వారా ఆయురారోగ్యములు పెంపొంది మనిషి సుఖ,శాంతులతో జీవించ వచ్చునని ఆయన సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటం ద్వారా సమాజం తద్వారా ప్రపంచం యావత్తూ సుఖ, శాంతులతో ఉంటుందని ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఉదయాన్నే యోగాసానాలను చేపట్టాలని సూచించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం అనే నిత్య సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి యోగా, ధ్యానం, ప్రణాయామం కార్యక్రమాలలో తప్పకుండా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు డాక్టర్ రావిపాటి ప్రసాద రావు మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికీ యోగా ఎంతో అవసరమని పేర్కొంటూ, యోగా కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ రావు అధ్యక్షత వహించగా, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా డాక్టర్ భారతి దేవి, అసిస్టెంట్ నోడల్ అధికారిగా డాక్టర్ సయ్యద్ ఆశీఫుద్దీన్ లు వ్యవహారించారు. యోగా కార్యక్రమం అనంతరం పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు,ఒంగోలుకు చెందిన యోగా గురువు డాక్టర్ రావిపాటి ప్రసాద రావును ఆంధ్ర కేసరి వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు తదితరుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. పద్మజ తోబాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పతంజలి యోగా కేంద్రం సభ్యులు వెంకట రావు, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా వలన మానసిక,శారీరిక ఒత్తిడి తగ్గుతుంది తాసిల్దార్ ధనలక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** ప్రతిరోజు ఒక గంట సమయం యోగాకి కేటాయిస్తే మనిషి మానసిక శారీరక ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారని పెదకూరపాడు తహసిల్దార్ ధనలక్ష్మి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వివిధ శాఖ అధికారులతో యోగా నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో ఎస్సై పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# చీరాలలో మెగా జాబ్ మేళా కు విశేష స్పందన

**నమస్తే హైదరాబాద్ :** చీరాల: చీరాల పట్టణంలోని ఎన్. ఆర్.పి.యం. హై స్కూల్ నందు శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కు యువత నుంచి విశేష స్పందన లభించింది. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ప్రారంభించిన ఈ జాబ్ మేళాలో

నాలుగు వేలమందికి పైగా యువతీ యువకులు పాల్గొనగా, 40కి పైగా ప్రఖ్యాత కంపెనీలు తమ ప్రతినిధులతో హాజరై అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో చీరాలలో స్థాపించే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ రాష్ట్రానికి నైపుణ్య కేంద్రంగా తయారవుతుందని ఆయన తెలిపారు.

ఈ జాబ్ మేళా యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేయగా, ఆయన సోదరుడు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెడికల్ క్యాంపు, శీతల పానీయాలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు లేక మానసికంగా కృంగిపోయిన మాకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య చీరాలలో మొట్టమొదటిసారిగా "ఆల్ ఇండియా సైకిల్ కాంపిటీషన్" ను ఈ నెల 22న వాడరేవు నుండి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. జాబ్ మేళా నిర్వహణలో కీలకపాత్ర వహించిన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం చీరాల అన్నా క్యాంటీన్‌ను సందర్శించి, స్వయంగా భోజనం వడ్డిస్తూ,



అందించిన భోజనం నాణ్యతపై ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.

# అంబేడ్కర్ స్ఫూర్తితో పయనించాలి న్యాయవాది జొన్నలగడ్డ





**నమస్తే హైదరాబాద్ :** పెళ్లికొడుక్కి అంబేడ్కర్ చిత్రపటాన్ని అందజేసిన లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్.అంబేడ్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని పయనించాలని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం ప్లాట్స్ లో మద్దు కోటేశ్వరరావు, జనని వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ ఒక పక్కా కుటుంబానికి మరోక పక్కా సమ సమాజానికి సముచిత స్థానాన్ని ఇచ్చారని ఆయన స్ఫూర్తితో మీ వంతుగా బహుజనుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికొడు కు అంబేడ్కర్ చిత్రపటాన్ని జొన్నలగడ్డ విజయ్ కుమార్ అందజేశారు. అయన వెంటా నాయకులు కొండా ముక్కంటి బాబు, కోటా ఇజ్రాయెల్, అశోక్, దీప్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** పోకూరి మాల్యాద్రి, జిల్లా ఉన్నతపాఠశాలలోమాల్యాద్రి,మాస్టర్ ట్రైనర్ పిడి ఐజాక్ ఆధ్వర్యములో యోగా కార్యక్రమం జరిగింది. యోగా కార్యక్రమంనుఉత్సాహంగా చేసారు. ఇన్చార్జ్ ఎంపీడీవో నరేంద్ర దేవ్,చిన్న ప్రసంగించారు. శారీరక మానసిక ఆరోగ్యానికి యోగా చెయ్యాలని, పతంజలి మహర్షి అందించిన యోగా ప్రాక్టీస్ చేస్తున్న భారతదేశం పుణ్య భూమి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకుమాను ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# యోగ డే లో పాల్గొన్న చిలుకూరు ఎంపీడీవో గిరిబాబు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల,ఆచర్లగూడెం గ్రామంలో యోగ డే సందర్భంగా శనివారం చిలుకూరు మండలం ఎంపీడీవో కే గిరిబాబు గ్రామ ప్రజలతో కలిసి యోగ డే లో పాల్గొనడం జరిగింది. వారి వెంట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పారేపల్లి మహేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో గిరిబాబు యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు యోగాసనాలు చేయడం వల్ల శరీరాన్ని బలపరుస్తాయి రక్త ప్రసన్న మెరుగుపడి హార్మోన్లు సమతుల్యత ఏర్పడుతుంది. జ్ఞాన సాధన క్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుందని చదువులో ఉద్యోగంలో జీవితంలో మెరుగైన ఫలితాలు ఇస్తుందని దృష్టి ఏకాగ్రత మెరుగు పడుతుంది అని సంపూర్ణ సిద్ధితో జీవించడం అభివృద్ధి చెందుతుందని డిప్రెషన్ లో ఆందోళన అలసట వంటి సమస్యలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు ముత్తయ్య, అన్నదేవర మురళి చారి, గ్రామపంచాయతీ కార్యదర్శి గుండపనేని రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్ పారేపల్లి సోమశంకర్, వి వి కే రత్నకుమారి,జానకి సిబ్బంది కృష్ణయ్య,రాములు, శ్రీను, చారి,సీతారాములు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.


# పి ఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన ఎంపీడీవో శ్రీమతి లక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** నేడు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తల పాలెం పీ యం శ్రీ పాఠశాలలో
విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు పాలకవీడు మండల ఎంపిడివో శ్రీమతి లక్ష్మి ఆద్వర్యంలో శనివారం పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్ర్యమంలో పంచాయితీ కార్యద్శి వి బాబు ,ఉపాద్యాయులు మాధవి,పులా సింగ్,ఝాన్సి తదితరులు పాల్గొన్నారు .

# మనిషికి జన్మనిచ్చేది అమ్మ అయితే పునర్జన్మ నిచ్చేది రక్తదాత

## జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి. శివశంకర్



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ పట్టణంలో శ్వేతా హాస్పిటల్ లో ఒక మహిళకు రక్తం తక్కువగా ఉంది ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని కొత్తపెల్లి ముత్తయ్య జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పారా సాయి,పిల్లి శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి. శివశంకర్ తన మిత్రుడు ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ సతీష్ తో మాట్లాడి కోదాడలోని తిరుమల బ్లడ్ బ్యాంకు వద్దకు పంపించి, రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్బంగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి. శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది నేడు రక్తదానం చేసిన సతీష్ కి హృదయ పూర్వక అభినందనలు. తెలుపుతున్నానని రక్తదానానికి కులం లేదు రక్తదానానికి మతం లేదు అదేవిదంగా ప్రజలకు, యువతకు రక్తదానం చేయడం పట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతాం అని అన్నారు.

# కంచర్ల రామయ్య అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** ప్రముఖ విద్యావేత్త, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య అంత్యక్రియలు శనివారం సాయంత్రం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# గుణ్ణంకట్ట ప్రాంతాన్ని పరిశీలన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ అనూష మున్సిపల్ అధికారులతో కలిసి గుణ్ణం కట్ట ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. ఇటీవల గుణ్ణం కట్ట ప్రాంతంలో దుర్వాసన వస్తూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వచ్చినఫిర్యాదుతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానిక ప్రజలతో ఆయన మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలు ఎవరు గుణ్ణం కట్టలో వేయరాదని సూచించారు. వేస్ట్ వాటర్ కూడా గుణ్ణంకట్ట లోకి పోకుండా త్వరలో నూతన కాలువ నిర్మాణం చేపడతామని తెలియజేశారు. గుణ్ణం కట్టకు తూర్పు వైపున ట్రాకింగ్, కట్టకు రివిట్ మెంట్ ఉండగా రెండో వైపు చుట్టూతా పదిహేను అడుగులు మేరా హద్దు బౌండరీ లైన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. గుణ్ణంకట్ట చెరువు లోకి వర్షపు నీళ్ళు వచ్చేందుకు, పోయేందుకు తూములు లేదా పెద్ద కాలువలు ఏర్పాటుకు పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. స్థానిక ప్రజల అందరి సహకారంతో గుణ్ణంకట్ట ప్రాంతాన్ని ఒక సుందరమైన ప్రాంతంగాతీర్చిదిద్దుకున్నామని స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాదు, కరిముల్లా, శ్రీనివాసులు, మదిరి మధు, షేక్ మున్న, భాష, పరిటాల రామకృష్ణ, మురారి శెట్టి వెంకట సుబ్బారావు, మురారి శెట్టి సుధీర్, చక్క కేశవ, కోట కిషోర్, మోసంగి ప్రసాద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి మోదీ అందించిన కానుక యోగా

ప్రపంచానికి మోదీ అందించిన గొప్ప కానుక యోగా అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. నేడు ప్రపంచంలోని 200పైగా దేశాలు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని, ఇది మోదీ చేసిన కృషి అన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలపై మోదీకి ఉన్న నిబద్ధతే అందుకు నిదర్శమన్నారు. దేశాల మధ్య, మనుషుల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు యోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. యోగా గొప్ప శక్తి అని, మోదీ ప్రపంచ దేశాలకు అందించిన మహాయోగమని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** ,ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి వి యస్ లక్ష్మి ఆద్వర్యం లో అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమును ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయములో శనివారం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారనీ అన్నారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారని తెలియ జేశారు. ఈ యోగ డే కార్యక్రమమును ఈ సంవత్సరం మన ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ సాగర తీరం నందు అత్యంత వైభవోపేతంగా గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆద్వర్యం లో నిర్వహిచుట జరిగినదని, ఈ కార్యక్రమములో భాగంగా యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్యోద్దేశం. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయనీ చెప్పారు. ఊబకాయాన్ని అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎం వి ఐ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ యోగ అనేది మనిషి జీవితాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా, సాత్వికంగా తీర్చిదిద్దే ఒక శక్తివంతమైన సాధనం. ఇది శరీరానికి వ్యాయామం మాత్రమే కాదు, మనసుకు శాంతి, ఆత్మకు జ్ఞానం అందించే అద్భుతమైన మార్గం. ప్రతి ఒక్కరూ రోజులో కనీసం ఒక 30 నిమిషాలు

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా కోరారు. శనివారం ఎన్టీపీసీ పీటీఎస్‌లోని కేంద్రీయ విద్యాలయంలో యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్ద న్నారు. డ్రగ్స్ అలవాటుగా మారితే వారి జీవితాలు నాశనం అవుతా యన్నారు. తెలంగాణాను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, విద్యార్థు లను చైతన్యవంతుల్ని చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని సీపీ తెలిపారు. గంజాయి, డ్రగ్స్ సరఫరా, విక్రయం, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యాంటీ డ్రగ్స్ పోస్టర్లను సీపీ, విద్యార్థులు, పోలీసులు ఆవిష్కరించారు. మత్తు పదార్థాలకు దూరం గా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యోగా డే సందర్భంగా సీపీ విద్యార్థుతో కలిసి యోగా సాధన చేశారు. ఎస్‌బీ ఏసీపీలు ఎం.రమేష్, మల్లారెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శోభన్ బాబు, సీఐలు ప్రవీణ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కిరణ్, పాల్గొన్నారు.

# తల్లికి వందనం వర్తిస్తుందా..!

తల్లికి వందనం పథకాన్ని రాష్ట్రం ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఒక ఇంట్లో ఇద్దరు లేదా ఇంకా ఎందరు న్నా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. అయితే పథకానికి అర్హులైనప్పటికీ కొం దరికి అందని పరిస్థితులు ఏర్పడ్డాయి. కరెంటు బిల్లు 300 యూనిట్లు కన్నా ఎక్కువ వచ్చిందని, నాలుగు చక్రాల వాహనం ఉందని, నిబంధనల కన్నా అధికంగా భూములు ఉన్నాయన్న కార ణాలతో కొంతమంది అర్హులు అనర్హుల జాబితాలోకి వచ్చారు. అయితే అర్హులైన వారు ఆ అభ్యంతరాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు సచివాలయాల్లో అందజేయాలని, దీనికి ఈనెల 20వతేదీ వరకు గడువు విధించారు. అర్హులైన వారు విద్యుత్‌కు సంబంధించి మండ లాల్లో విద్యుత్ ఏఈ వద్ద సరాసరి విద్యుత్ వినియోగానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలను పొంది వాటిని సచివాలయాలకు గడువు లోగానే సచి వాలయాలకు అందించారు. అలాగే తమకు నాలుగు చక్రాల వాహనం లేదని సంబంధిత అధికారుల వద్ద ధ్రువీకరణ పత్రాలను తీసుకొొచ్చి సచివా లయాలకు అందజేశారు. అయితే ప్రభుత్వం వద్ద ఉన్న రవాణా శాఖ లాగిన్‌లో ఇంకా పాత పేర్లు ఉండడంతో వాహనం అమ్మివేసినా కొంతమంది అర్హులకు ఆ పేరు మీద వాహనం ఉన్నట్లు చూపిస్తోందని, తనకు కారు లేదని రవాణా శాఖాధికారులు పత్రం ఇచ్చినా రాష్ట్ర స్థాయిలోని రవాణా వెబ్‌సైట్‌లో కారు ఉన్నట్లుగానే చూపి స్తోందని కొంతమంది అర్హులైన పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. భూము లకు సంబంధించి జాయింట్ కుటుంబా లలో నిబంధనలు కన్నా ఎక్కువ భూ ములు చూపిస్తుండటంతో సంబంధిత అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది.

# డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్" కర్మాగారం లోప్రపంచ యోగా దినోత్సవం

## యోగ యొక్క ప్రాముఖ్యతను తెలిపిన వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, సిజిఎం నాగమల్లేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :**
మన భారత ప్రభుత్వం ప్రపంచ యోగా దినోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, భవానిపురం " డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్" కర్మాగారం కంపెనీ ఆడిటోరియం లో "యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్" అనే నినాదం తో ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు.,ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస్ రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.నాగ మల్లేశ్వర రావ్ లు సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా యొక్క ప్రాముఖ్యతను తెలిపారు, డెక్కన్ సిమెంట్స్ పాఠశాల విద్యార్థినులు యోగా ఆసనాలను నృత్య రూపకంగా ప్రదర్శించారు.ఇట్టి కార్యక్రమంలో సంస్థ కార్మికులు, పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొని యోగాసనాలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం తరపున అందరికి ఆరోగ్యభరితమైన పానీయాన్ని అందించారు.

# నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు... ఎంవిఐ అనిల్ కుమార్

**నమస్తే హైదరాబాద్ :** ,జిల్లా ఉపరవాణా కమిషనరు బి చందర్ ఆదేశముల మేరకు కందుకూరు పరిధి లో నాన్ - ట్రాన్స్పోర్ట్ (సొంత వాహనములు) వాహనములను ట్రాన్స్పోర్ట్ (టాక్సీ) వాహనములుగా తిరుగుచున్నాయి అనే ఫిర్యాదు మేరకు ఉపరవాణా కమిషనరు ప్రత్యేక బృందం ను ఏర్పాటు చేసి కందుకూరుకు పంపించారు ఈ యొక్క స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 2 కార్ లకు కేసులను రాసి సీజ్ చేసి జరిమానా విధించామని తెలియజేశారు. ఇందులో భాగంగా గోపి నాయక్ ఎంవిఐ (ఎన్ఫోర్స్మెంట్) నెల్లూరు , కరుణాకర్ ఏఎంవి ఐ కావలి బృందంగా ఏర్పడ్డారు., ఈయొక్క స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగునని ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి వి యస్ లక్ష్మి చెప్పారు.



# యోగా సనాతన ధర్మానికి సారాంశం.. బాబా రాందేవ్ కీలక వ్యాఖ్యలు




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బాబా రాందేవ్ మార్గదర్శకత్వంలో కురుక్షేత్రలో ఘనంగా జరుపుకున్నారు. పతంజలి యోగపీఠ్, హర్యానా యోగా కమిషన్, హర్యానా ఆయుష్ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైని, స్వామి రాందేవ్, ఆచార్య బాలకృష్ణలు చారిత్రాత్మక బ్రహ్మ సరోవర్‌లో భారీ యోగా సెషన్‌కు నాయకత్వం వహించారు. అక్కడ లక్ష మందికి పైగా యోగా సాధకులు కలిసి యోగా ప్రదర్శించి కొత్త మైలురాయిని నెలకొల్పారు.ఉ మ్మడి యోగా ప్రోటోకాల్ ప్రకారం.. పతంజలి యోగా సమితి భారతదేశంలోని 650 జిల్లాల్లో ఉచిత యోగా శిక్షణా సెషన్‌లను నిర్వహించినట్లు బాబా రాందేవ్ ప్రకటించారు. ఈ సంవత్సరం యోగా దినోత్సవ థీమ్ "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం".యోగ ఒక ప్రపంచ ఉ ద్యమంగా మారింది:

యోగా ఒక ప్రపంచ ఉద్యమంగా మారిందని, ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్లకు పైగా ప్రజలు దీనిని ఆచరిస్తున్నారని బాబా రాందేవ్ అన్నారు. ఇది మన సంప్రదాయాలు, ప్రకృతిలో పాతుకుపోయిన సనాతన ధర్మం సారాంశం అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగాను ప్రోత్సహించినందుకు, గ్రామ నాయకులు తమ సమాజాలలో యోగాను ప్రోత్సహించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని 'యోగి యోధుడు' అని సంభోదించారు బాబా రాందేవ్.

యోగ ఒక జీవన శైలిగా మారింది:

ప్రధానమంత్రి, రాష్ట్రపతి, హోంమంత్రి, రక్షణ మంత్రి వంటి అగ్రశ్రేణి భారత నాయకులు అందరూ యోగాను అభ్యసిస్తున్నారని, ఇది జాతీయ నాయకత్వానికి ఒక జీవనశైలిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఏటా రూ.10 లక్షల కోట్లుగా ఉన్న దేశ ఆరోగ్య సంరక్షణ ఖర్చులను యోగా గణనీయంగా తగ్గించగలదని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి ఒక్కరూ యోగా సాధన చేస్తే, ఈ ఆరోగ్య బడ్జెట్‌ను సున్నాకి తగ్గించవచ్చు అని ఆయన అన్నారు. బాబా రాందేవ్ యోగాను భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి కూడా అనుసంధానించారు. 1765 %-% 1900 మధ్య విదేశీ కంపెనీలు భారతదేశం నుండి %వి%100 ట్రిలియన్లకు పైగా దోచుకున్నాయని పేర్కొంటూ, పౌరులు రోజువారీ జీవితంలో స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించాలని ఆయన కోరారు. పతంజలి తన 'ప్రోస్పెరిటీ ఫర్ ఛారిటీ' మిషన్ కింద దేశానికి సేవ చేయడానికి తన లాభంలో 100% దోహదపడుతుందని ఆయన అన్నారు. విద్యను మార్చడానికి పతంజలి భారతీయ శిక్షా బోర్డు (%దీూదీ%)తో కలిసి పతంజలి గురుకులం, ఆచార్యకులం వంటి సంస్థలను ప్రారంభించింది.రోజు యోగా చేస్తే ప్రయోజనాలు ఏంటి?రోజూ 30 నుండి 60 నిమిషాలు యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని బాబా రాందేవ్ అన్నారు. యోగా వ్యాధులను తిప్పికొడుతుందని, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితానికి దారితీస్తుందని ఆచార్య బాలకృష్ణ అన్నారు. పతంజలి రీసెర్చ్ ఫౌండేషన్ యోగాపై వందలాది పరిశోధన పత్రాలను అగ్ర ప్రపంచ పత్రికలలో ప్రచురించాయన్నారు.హర్యానా అంతటా జిల్లా, తహసీల్ స్థాయిలో 11 లక్షలకు పైగా ప్రజలు యోగా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మ సరోవర్‌లో లక్ష మందికి పైగా ప్రజలు కలిసి యోగా సాధన చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి ఆర్తి రావు, ఎంపీ నవీన్ జిందాల్, ఆయుష్ డీజీ సంజీవ్ వర్మ, పతంజలి, హర్యానా యోగా కమిషన్ ప్రతినిధులు హాజరయ్యారు. హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ రాష్ట్రవ్యాప్తంగా యోగాను వ్యాప్తి చేయడానికి, హర్యానాను వ్యసనం, ఒత్తిడి నుండి విముక్తి చేయడానికి ప్రభుత్వం నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# ఆరోగ్యం, మనిషి శ్రేయస్సు కోసం యోగా ఒక దివ్యౌషధం: కేంద్ర మంత్రి

11వ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఆసనాలు వేశారు. ప్రతిరోజు ప్రాణాయామం, యోగా చేస్తే మంచి జీవితాన్ని పొందొచ్చు. ఇది శారీరికతో పాటు మానసిక దృఢత్వంను అందిస్తుంది. అంతర్జాతీయ యోగా డే సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో వేడుకలకు హాజరయ్యారు. అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖలో నిర్వహించిన యోగా డే ఉత్సవాల్లో పాల్గొన్నారు. అటు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ యోగాడే నిర్వహించారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా హాజరై యోగాసనాలు వేశారు. ఢిల్లీలో ఇంటర్నేషనల్ యోగా డే ఘనంగా జరిగింది. యోగా ఫర్ వన్ ఎర్త్.. వన్ హెల్త్ అనే థీమ్‌తో యోగాడే నిర్వహించారు. దౌత్య ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రి జైశంకర్ యోగాసానాలు వేశారుఅటు ఒడిశాలోని సంబల్‌పూర్‌లో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొన్నారు. ఈ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన సమలేశ్వరి పీఠం, మహానది తీరాల వద్ద అనేక మందితో కలిసి యోగా ప్రదర్శన ఇచ్చారు. కేంద్ర మంత్రితో పాటు వేలాదిగా తరలివచ్చిన స్థానిక పౌరులు, విద్యార్థులు, అనేక మంది ఆర్ఎస్ఎస్ వ్యక్తులు యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.సంబల్పూర్ గురించి ప్రజలకు వివరించిన కేంద్ర మంత్రి, ఈ రాష్ట్రం శారీరక దృఢత్వం పరంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు.




# సినిమా



## నలుగురు హీరోలు రిజెక్ట్ చేసిన సినిమా..

చైల్డ్ ఆర్టిస్టుగా ఓ సినిమాలో మెరిసిన విశ్వక్ సేన్ వెళ్లిపోమాకే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఈ నగరానికి ఏమైంది సినిమాతో మంచి హిట్ కొట్టాడు. ఫలక్ నుమా దాస్, హిట్, అశోక వనంలో అర్జున కల్యాణం, దాస్ కా దమ్కీ, గామీ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాఖీ సినిమాలతో టాలీవుడ్ క్రేజీ హీరోల్లో ఒకడిగా మారిపోయాడు విశ్వక్ సేన్. అయితే ఈ హీరో నటించిన చివరి చిత్రం లైలా. రామ్ నారాయణ్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటించింది. రిలీజ్ కు ముందే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్స్, గ్లింప్స్, ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. దీనికి తోడు విశ్వక్ లేడీ గెటప్ లో కనిపించడంతో సినిమాపై హైప్ బాగా పెరిగిపోయింది. ఇక సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వీ చేసిన కాంట్రవర్సీ కామెంట్స్ కూడా ఈ సినిమాను వార్తల్లో నిలిచాయి. ఇలా అభిమానుల భారీ అంచనాల మధ్య ఈ ఏడాది ప్రేమికుల దినోత్సవం (ఫిబ్రవరి 14) కానుకగా విడుదలైన లైలా సినిమా మొదటి షో నుంచే పూర్తి నెగెటివ్ టాక్ తెచ్చుకుంది. విశ్వక్ సేన్ సినిమా కెరీర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది.లైలా దెబ్బకు విశ్వక్ సేన్ కూడా డీలా పడ్డాడు. సోషల్ మీడియా వేదికగా తన అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. ఇకపై కథల ఎంపికల విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటానని అభిమానులకు వివరణ ఇచ్చాడు. అయితే ఈ లైలా సినిమాకు హీరోగా విశ్వక్ సేన్ ఫస్ట్ ఛాయిస్ కాదట. అతని కంటే ముందు నలుగురు హీరోలకు ఈ కథను చెప్పారట మేకర్స్. అయితే సినిమాలో హీరో లేడీ క్యారెక్టర్ రోల్ లో కనిపించాల్సి ఉండడంతో సదరు హీరోలు సినిమాను రిజెక్ట్ చేశారట. సినిమా ప్రమోషన్లలో హీరో విశ్వక్ సేనే స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టాడు. అయితే ఆ హీరోల పేర్లు మాత్రం వెల్లడించలేదు.




## రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీరు తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?



బెండకాయను రాత్రి నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరానికి చాలా మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ దీన్ని ఎంత మోతాదులో తీసుకోవాలి, ఎవరు తాగాలి, ఎవరు తాగకూడదు అన్నదానిపై పూర్తి అవగాహన ఉండాలి. బెండకాయలో ఎక్కువగా ఉండే ఫైబర్ పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి లాంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.బెండకాయలో గ్లూకోజ్ను శరీరం తీసుకోకుండా తగ్గించే గుణం ఉంది. ఇది షుగర్ను అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. గుండెకు రక్షణ ఇస్తాయి. రక్తనాళాల్లో వాపు తగ్గి గుండె సంబంధిత సమస్యల నుంచి కాపాడుతుంది.బెండకాయలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ %ఖ% లాంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి ఎముకలు గట్టిగా అయ్యేలా చేస్తాయి. ఈ నీళ్లు తాగిన తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీని వల్ల ఆకలి తగ్గి ఎక్కువ ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. దాంతో బరువు అదుపులో ఉంటుంది.

బెండకాయలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల చర్మ సమస్యలు తగ్గుతాయి. ముడతలు, మొటిమలు తగ్గడంలో సాయపడతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది.

బెండకాయ నీటితో సమస్యలువాంతులు, గ్యాస్, కడుపు ఉబ్బరం.. ఎక్కువ ఫైబర్ వల్ల కొందరికి అజీర్తి లాంటి ఇబ్బందులు రావచ్చు.

అలర్జీ వచ్చే అవకాశం.. కొందరు బెండకాయకు అలర్జీ కలిగి ఉంటారు. అలాంటి వారు ఈ నీటిని తాగకూడదు.

ఫ్రక్టోజ్ వల్ల అసౌకర్యం.. బెండకాయలో ఉండే ఫ్రక్టోజ్ వల్ల కొందరికి గ్యాస్, అసౌకర్యం కలగవచ్చు.

కిడ్నీలో రాళ్లు ఉన్నవారు జాగ్రత్త.. ఇందులో ఉండే ఆక్సలేట్ పదార్థం రాళ్లు ఏర్పడటానికి కారణం అవుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

బెండకాయ నీళ్ల తయారీ విధానం ఐదు తాజా బెండకాయలు తీసుకోండి. వాటి చివర్లు కట్ చేసి మధ్యలో చీల్చండి.

వీటిని రెండు గ్లాసుల నీటిలో రాత్రంతా నానబెట్టండి.

ఉదయం ముక్కలను తీసివేసి ఆ నీటిని ఖాళీ కడుపుతో తాగండి.

బెండకాయ నీళ్లు సహజంగా ఆరోగ్యాన్ని పెంచే ఒక మంచి మార్గం. కానీ దీన్ని రోజూ తీసుకునే ముందు మీ ఆరోగ్య పరిస్థితులను ఆలోచించుకోండి. అవసరమైతే డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

## ఎలక్ట్రిక్ వాహనాలకే రైట్ రైట్.. పెట్రోలు, డీజిల్ వెర్షన్లు ఇక మూలకే..!



ఇటీవల కాలంలో సంప్రదాయ పెట్రోలు వాహనాలతో పోల్చితే ఈవీ కొనుగోలు చేసేవారు ఇటీవల విపరీతంగా పెరిగారు. సంప్రదాయ వాహనాలతో పోల్చితే వీటికి నిర్వహణ ఖర్చు బాగా తక్కువగా ఉండమే కారణం. సీఈఈడబ్ల్యూ అనే సంస్థ ఇటీవల చేసిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ (సీఈఈడబ్ల్యూ) ఇటీవల ఒక అధ్యయనం చేసింది. సంప్రదాయ వాహనాల నిర్వహణ, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి అవుతున్న ఖర్చును లెక్కించింది. టూ వీలర్స్ తో పాటు త్రీ వీలర్స్ నిర్వహణ ఖర్చును కూడా ఆరా తీసింది. ఈ నేపథ్యంలో పెట్రోలు, డీజిల్ వాహనాలకన్నా ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణకు అయ్యే యాజమాన్య ఖర్చు (టీఓసీ) చాలా తక్కువగా ఉంటునట్టు వెల్లడైంది.సీఈఈడబ్ల్యూ నివేదిక ప్రకారం.. మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ప్రజలకు చాలా ప్రయోజనం కలుగుతుంది. ద్విచక్ర వాహనాల విభాగంలో పెట్రోలు నడిచే వాహనాలకు కిలోమీటర్ కు రూ. 2.46 ఖర్చవుతుండగా, ఎలక్ట్రిక్ వాహనానికి కేవలం రూ. 1.48 మాత్రమే అవుతోంది. ఇక త్రీ వీలర్ల విషయానికి వస్తే పెట్రోలు వాహనాలకు రూ. 3.21 ఖర్చవుతుంటే, ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం రూ. 1.28 ఖర్చు చేస్తే సరిపోతుంది.

మన దేశంలో ఎక్కువమంది ప్రజలు పేద, మధ్యతరగతి వారే. వీరికి అతి తక్కువ నిర్వహణ వ్యయం కలిగిన వాహనాలతో ప్రయోజనం చేకూరుతుంది. దీంతో పెట్రోలు, డీజిల్ వాహనాలకంటే ఎలక్ట్రిక్ వాహనాలపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పైగా వీటి వల్ల పర్యావరణానికి మేలు కూడా జరుగుతుంది. తగ్గుతున్న బ్యాటరీ ఖర్చులు, రాష్ట్ర ప్రోత్సాహకాలు, ఇతర రాయితీలు కూడా ఈవీల వినియోగం పెరగడానికి మరో కారణమని చెప్పవచ్చు. ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో ద్విచక్ర, త్రిచక్ర వెర్షన్లు అమ్మకాల్లో దూసుకుపోతున్నప్పటికీ, ట్రక్కులు బస్సులు తదితర భారీ వాహనాలు వెనుకబడి ఉన్నాయి. ఎందుకంటే డీజీల్, సీఎన్ జీ, ఎల్ఎన్జీ తో నడిచే భారీ వాహనాలంటే ఎలక్ట్రిక్ భారీ వాహనాలు ఛ్చాలా ఖరీదైనవి. ఈ నేపథ్యంలో ఈ విభాగంలో కూడా తక్కువ ఖరీదుకు వాహనాలు రూపొందించేలా పరిశోధనలు జరగాల్సి ఉంది.సీఈఈడబ్ల్యూ సీనియర్ ప్రోగ్రామ్ లీడర్ డాక్టర్ హిమాని జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. మన దేశం జనాభాలో ప్రథమ స్థానంలో ఉంది, రాబోయే ఏళ్లలో మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం నగరాల్లో జనాభా కిక్కిరిసిపోతున్నారు. భారీ సంఖ్యలో వాహనాల రాకపోకలతో కాలుష్యం పెరిగిపోతుంది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే ఆ సమస్యకు పరిష్కరం లభిస్తుంది. తక్కువ ఖర్చుతో మెరుగైన రవాణా సదుపాయం దొరుకుతుంది.

## సీఎం పదవి ఇస్తామంటే రాజకీయాల్లోకి వస్తారా..?



వచ్చే ఏడాదే పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయ్. దాంతో, ఇప్పట్నుంచే రాజకీయ సమీరణాలు శరవేగంగా మారిపోతున్నాయ్. అధికారమే లక్ష్యంగా బలం, బలగాన్ని పెంచుకునేందుకు పావులు కదుపుతున్నాయ్ ప్రధాన పార్టీలు. ఇదే సమయంలో బీసీసీఐ మాజీ చీఫ్, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ పేరు మరోసారి తెరపైకి వచ్చింది. వచ్చే ఏడాది బెంగాల్ ఎన్నికలు జరగనున్నవేళ.. పొలిటికల్ ఎంట్రీ ఇస్తారా అనే చర్చ జరుగుతోంది. ఇదే ప్రశ్నను సౌరవ్ గంగూలీకి సంధించింది పీటీఐ పాడ్కాస్ట్. ఏదైనా రాజకీయ పార్టీలో చేరాలనుకుంటున్నారా అంటూ గంగూలీని అడిగింది. అయితే, పొలిటికల్ ఎంట్రీపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు సౌరవ్ గంగూలీ. గతంలో చెప్పిన సమాధానాన్నే రిపీట్ చేశారు దాదా. రాజకీయాల్లోకి వచ్చే ప్రసక్తే లేదని మరోసారి తేల్చిచెప్పారు.ఒకవేళ ముఖ్యమంత్రి పదవి ఇస్తామని హామీ ఇస్తే.. రాజకీయాల్లోకి వస్తారా? అంటూ మరో ప్రశ్న సంధించంగా.. తనకు ఆసక్తి లేదంటూ చిరునవ్వుతో సమాధానం చెప్పారు గంగూలీ. పొలిటికల్ ఎంట్రీపై ఎలా తిప్పితిప్పి అడిగినా.. ఆసక్తి లేదన్న సమాధానమే గంగూలీ నుంచి వచ్చింది. సీఎం పదవి ఇస్తామన్నా కూడా రాజకీయాల్లోకి రానని చెప్పేశారు సౌరవ్ గంగూలీ.. కోచ్ పదవి.. గంభీర్ గురించి గంగూలీ ఏమన్నారంటే.. ఇక, క్రికెట్కి సంబంధించిన ప్రశ్నలకు కూడా ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు దాదా. టీమిండియాకి కోచ్గా పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తంచేశారు. అయితే, ప్రస్తుత కోచ్ గౌతం గంభీర్పై ప్రశంసల వర్షం కురిపించారు. గంభీర్ తన సీనియర్ల పట్ల ఎంతో గౌరవంతో ఉండేవాడని గుర్తుచేసుకున్నారు. తాను గంభీర్తో కలిసి ఆడానని, అతడు తన సీనియర్ల పట్ల గౌరవంతో నడుచుకునేవాడని ప్రశంసించారు. గంభీర్ కోచ్గా బాధ్యతలు చేపట్టి ఏడాది మాత్రమే అవుతుందని.. మరింత ఎదగడానికి, నేర్చుకోవడానికి కొంత సమయం ఇవ్వాలన్నారు గంగూలీ. ప్రస్తుతం తన వయసు 53ఏళ్లన్న గంగూలీ.. మున్ముందు ఏం జరుగుతుందో.. ప్రయాణం ఎక్కడివరకూ వెళ్తుందో చూద్దాం.. దేనికైనా తాను సిద్ధంగానే ఉన్నానంటూ గంగూలీ చెప్పుకొచ్చారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..